# నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

హైదరాబాద్ | సోమవారం 21-2-2022 | RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 | ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 | సంపుటి :28 | సంచిక: 167 | పేజీలు: 4 | వెల: రూ.1/-


## భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు - మావోయిస్టు మృతి

హైదరాబాద్, ఫిబ్రవరి 20:భద్రతా బలగాలు, మావోయిస్టులకు మధ్య ఎదురు కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో ఒక మావోయిస్టు మరణించాడు. కాగా మృతి చెందిన మావోయిస్టుపై రూ.5లక్షల రివార్డు ఉందని అధికారి ఒకరు వెల్లడించారు. కాగా ఈ కాల్పులు ఛత్తీస్ గఢ్ లోని దంతెవాడలో చోటు చేసుకుంది. మరణించిన మావోయిస్టు దంతెవాడ జిల్లాలో అనేక హింసాత్మక ఘటనల్లో నిందితుడిగా ఉన్నాడట. జిల్లా రిజర్వ్ గార్డ్ బృందం.. నక్సల్ వ్యతిరేక ఆపరేషన్‌లో ఉన్నప్పుడు అరన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని బుర్గం గ్రామ సమీపంలోని అడవిలో కాల్పులు జరిగాయని దంతెవాడ పోలీసు సూపరింటెండెంట్ సిద్దార్థ్ తివారీ తెలిపారు.ఎదురుకాల్పులు ముగిసిన తర్వాత.. ఒక నక్సల్ మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నామని తెలిపారు. మృతుడిని 34 ఏళ్ల అర్జున్ అలియాస్ లఖ్మా సోడిగా గుర్తించినట్టుగా చెప్పారు. మావోయిస్టు మలంగర్ ఏరియా కమిటీకి మిలీషియా కమాండర్ ఇన్‌ఛార్జ్‌గా అర్జున్ చురుకుగా పనిచేశాడని.. అతను హత్య, హత్యాయత్నం, అపహరణతో సహా 13 హింసాత్మక సంఘటనలలో పాల్గొన్నాడని తెలిపారు. ఘటన స్థలం నుంచి ఒక పిస్టల్, 5 కిలోల టిఫిన్ బాంబు, నక్సల్ యూనిఫామ్, విద్యుత్ తీగలు, వైర్ కట్టర్, నక్సల్ లిటరేచర్, కొన్ని క్యాంపింగ్ మెటీరియల్‌లను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు.

# ఆశావర్కర్లకు మొబైల్ ఫోన్‌లను పంపిణీ చేసిన మంత్రి తలసాని



హైదరాబాద్, ఫిబ్రవరి 20:ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని, వాటిని వెలకట్టలేమని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమల అభివృద్ధి, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఆదివారం సనత్‌నగర్ నియోజకవర్గ పరిధిలోని రాంగోపాల్‌పేట డివిజన్ పాన్‌బజార్‌లో గల అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లో ఆశా వర్కర్లకు స్మార్ట్ ఫోన్‌లను మంత్రి తలసాని పంపిణీ చేశారు. ముందుగా యూపీహెచ్‌సీలో వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 10 ఐసీయూ బెడ్స్ వార్డ్‌ను తలసాని శ్రీనివాస్ యాదవ్ ప్రారంభించారు. రూ. 33 లక్షల విలువ చేసే ఐసీయూ బెడ్స్, ఆక్సిజన్ సిలిండర్లు, తదితర పరికరాలను అందజేసిన సంస్థ నిర్వాహకులను మంత్రి అభినందించారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ ఆస్పత్రుల అభివృద్ధి కోసం, అత్యాధునిక వైద్య పరికరాల ఏర్పాటుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అయినప్పటికీ స్వచ్చంద సంస్థలు చేయూతను అందించడం అభినందనీయం అన్నారు. ఇక్కడికి వచ్చే వారికోసం మరిన్ని సౌకర్యాలు కల్పించేందుకు ఈ ఆస్పత్రిని దత్తత తీసుకోవాలని వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ ఉపాధ్యక్షుడు భూషణ్ రెడ్డిని మంత్రి శ్రీనివాస్ యాదవ్ కోరారు. హాస్పిటల్ అభివృద్ధి కోసం ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు చేపడతామని మంత్రి ప్రకటించారు. కరోనా క్లిష్ట సమయంలో ఆశా వర్కర్లు, శానిటేషన్ సిబ్బంది నిర్విరామంగా పని చేశారని ప్రశంసించారు. వారి సేవలు గుర్తించి దేశంలో ఎక్కడా లేని వేతనాలు అందిస్తున్న గొప్ప నాయకులు ముఖ్యమంత్రి కేసీఆర్ అని పేర్కొన్నారు. ప్రభుత్వ కార్యక్రమాల అమలులో కూడా ఆశా వర్కర్లు కీలకపాత్ర పోషిస్తున్నారని స్పష్టం చేశారు. ప్రభుత్వ కార్యక్రమాల పర్యవేక్షణ కోసం హైదరాబాద్ జిల్లాలోని 1385 మంది ఆశా వర్కర్లకు రూ. కోటి 25 లక్షల వ్యయంతో స్మార్ట్ ఫోన్లను అందిస్తున్నట్లు మంత్రి తెలిపారు.

ఈ ఆస్పత్రిలో చేపట్టవలసిన అభివృద్ధి పనులు, కావాల్సిన పరికరాలకు సంబంధించి వారం రోజుల్లో నివేదిక అందజేయాలని డీఎంహెచ్‌వో వెంకట్‌ను మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ ఆదేశించారు. హాస్పిటల్‌ను తమ ఇంటిలా భావించి పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని ఆసుపత్రి సిబ్బందిని ఆదేశించారు. ఇక్కడికి వచ్చే వారికి ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హైదరాబాద్ జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట్, డిప్యూటీ వైద్యాధికారి వెంకటేశ్వర్లు, కార్పొరేటర్ సుచిత్ర, మాజీ కార్పొరేటర్ అత్తిలి అరుణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## పెండ్లికి వెళ్తూ నదిలో పడ్డ కారు.. 9 మంది సజీవ సమాధి



జైపూర్, ఫిబ్రవరి 20: రాజస్థాన్‌లో ఘోర ప్రమాదం జరిగింది. కోటా (ఐనీబిజీ) వద్ద కారు అదుపుతప్పి నదిలో పడింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న తొమ్మిదిమంది సజీవ సమాధి అయ్యారు. తొమ్మిది మంది ఓ కారులో ఉజ్జయినీలో జరుగుతున్న వివాహ వేడుకకు వెళ్తున్నారు. ఈ క్రమంలో కోట వద్ద చంబల్ నది దాటుతుండగా అదుపుతప్పి అందులో పడిపోయింది. దీంతో అందులో ఉన్న తొమ్మిది మంది మృతిచెందారు.

సమాచారం అందుకున్న పోలీసులు, జిల్లా యంత్రాంగం ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్రేన్ సహాయంతో కారును నదిలో నుంచి బయటకు తీశారు. మృతదేహాలను దవాఖానకు తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ములాయంతో శివపాల్ భేటీ.. వచ్చేది తమ ప్రభుత్వమేనని ప్రకటన

లక్నో, ఫిబ్రవరి 20: అఖిలేశ్ బాబాయ్ శివపాల్ యాదవ్ సమాజ్‌వాదీ అగ్రనేత ములాయం సింగ్ యాదవ్‌తో ఆదివారం భేటీ అయ్యారు. వీరిద్దరూ కాసేపు ముచ్చటించారు. ఆ తర్వాత శివపాల్ యాదవ్ తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తాము కచ్చితంగా అత్యధిక మెజారిటీతో గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం చేశారు. దాదాపు 300 సీట్లు గెలుచుకొని, ప్రభుత్వాన్ని కూడా ఏర్పాటు చేస్తామని ఆయన ప్రకటించారు. కాబోయే ముఖ్యమంత్రి అఖిలేశేనని మూడో దశ పోలింగ్ స్పష్టం చేస్తోందన్నారు. అఖిలేశ్ ప్రభంజనాన్ని ఎవ్వరూ ఆపలేరని స్పష్టం చేశారు. ఈత్వాలోని జస్వంత్ నగర్ నియోజకవర్గం నుంచి శివపాల్ బరిలోకి దిగుతున్న విషయం తెలిసిందే.

### చరిత్రలో నేటినిజం

నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం



కం॥ భ్రాజితమగు కవనముతో
రాజిల్లుచు నున్న "దేవరాజు" కులమునన్
తేజోమయుడైన "మహా
రాజు"ను దలపోయుచుంటి రమ్యమనస్కన్!!

(ఫిబ్రవరి 21 కవి దేవరాజు మహారాజు పుట్టిన రోజు...)

-రాధశ్రీ
సెల్: 9494481210



నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం నేటినిజం

## ఏపీ ఉద్యోగులకు హెచ్‌ఆర్‌ఏ, పెన్షన్ ఉత్తర్వులు జారీ

అమరావతి, ఫిబ్రవరి 20: ఉద్యోగుల హెచ్‌ఆర్‌ఏ, సీసీఏ, పెన్షన్ తదితర అంశాలపై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. మంత్రుల కమిటీతో ఉద్యోగ సంఘాలకు కుదిరిన ఒప్పందం మేరకు ప్రభుత్వం జీవో విడుదల చేసింది. ప్రభుత్వ ఉద్యోగుల వేతన స్కేళ్లను సవరిస్తున్నట్లు ఈ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కొత్త పీఆర్సీ ప్రకారం ఉద్యోగుల వేతన స్కేళ్లను సవరించినట్లు ప్రభుత్వం తెలిపింది. కొత్త వేతన స్కేళ్లు 2022 జనవరి నుంచి అమలులోకి వచ్చినట్లు వెల్లడించింది. 11వ పీఆర్సీ ప్రకారం సవరించిన వేతనాలు, పెన్షన్లను నిర్ధారించారు.

## కేసీఆర్‌తో కలిసి పనిచేస్తాం: ఉద్ధవ్ ఠాక్రే

ముంబై, ఫిబ్రవరి 20:: దేశ హితం కోసం కేసీఆర్‌తో కలిసి పనిచేస్తామని మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రే ప్రకటించారు. ఈ రోజు ఉద్ధవ్ ఠాక్రేతో కేసీఆర్ భేటీ అయ్యారు. అనంతరం ఠాక్రే మీడియాతో మాట్లాడుతూ తమతో కలిసి వచ్చే నేతలతో కలిసి నడుస్తామని స్పష్టం చేశారు. దేశంలో విధాన పరమైన మార్పుల కోసం పోరాడుతామని తెలిపారు. దేశంలో మరిన్ని మార్పులు రావాల్సి ఉందని అభిప్రాయపడ్డారు. తెలంగాణ, మహారాష్ట్ర సోదర రాష్ట్రాలని పేర్కొన్నారు. రెండు రాష్ట్రాలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అన్ని అంశాలపై ఏకాభిప్రాయానికి వచ్చామని తెలిపారు. మహారాష్ట్ర నుంచి ఏ ఉద్యమం ప్రారంభమైనా విజయవంతమైందని చెప్పారు. ఆ ఉద్యమ స్ఫూర్తితోనే ముందుకెళ్తామని ఉద్ధవ్ ఠాక్రే ప్రకటించారు.

## ప్రాచీన కళల పరిరక్షణకు ప్రభుత్వం కృషి : మంత్రి శ్రీనివాస్ గౌడ్

హైదరాబాద్, ఫిబ్రవరి 20: మంత్రుల శ్రీనివాస్ గౌడ్, గంగుల కమలాకర్ రాష్ట్ర బీసీ కమిషన్ చైర్మన్ వకులభరణం కృష్ణమోహన్ రావు, హైదరాబాద్‌లోని మంత్రుల సముదాయంలో స్వార్ మహతి కళా పరిషత్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25 ? 2022 న రవీంద్రభారతిలో నిర్వహిస్తున్న 'సృజనోత్సవ్ ? 2022' లోగోను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ..తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత సీఎం కేసీఆర్ ఆదేశాల మేరకు రాష్ట్రంలో ప్రాచీన కళలను పరిరక్షణకు కృషి చేస్తున్నామన్నారు. తెలంగాణ కు చెందిన సంస్కృతి, సంప్రదాయాలను, కళలను ప్రోత్సాహిస్తున్నామన్నారు.

సృజనోత్సవ్ పేరిట విద్యార్థులకు కళల పట్ల అవగాహన కల్పించేందుకు మ్యూజిక్, చిత్రలేఖనం పై పోటీలు నిర్వహించి వారిని ప్రోత్సాహిస్తున్నందుకు స్వార్ మహతి కళా పరిషత్ ను మంత్రి అభినందించారు. ఈ కార్యక్రమంలో డా. ఆదిత్య కుమార్, మహేష్, వట్టికూటి రామారావు గౌడ్ లు పాల్గొన్నారు.

## అభివృద్ధిని చూసి మోదీ ఓర్వలేకపోతున్నారు: జగదీష్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 20: తెలంగాణ అభివృద్ధిని చూసి మోదీ ఓర్వలేకపోతున్నారని మంత్రి జగదీష్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. దేశంలో 5 కోట్ల ఉద్యోగాలు సృష్టిస్తామన్న ప్రధాని మోదీ 15 లక్షల ఉద్యోగాలు తీసేశారని మండిపడ్డారు. లాభాల్లో ఉన్న ప్రభుత్వ సంస్థలను ప్రైవేట్‌పరం చేస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తుప్పుపట్టిన బస్సు లాంటిదన్నారు. అధ్యక్షుడే కోవర్ట్ అని కాంగ్రెస్ నేతలే చెబుతున్నారని ఆయన వ్యాఖ్యానించారు.

## రూ. 9.82 కోట్ల విలువైన డ్రగ్స్ పట్టివేత

### -విదేశాల నుంచి కొరియర్ ద్వారా సరఫరా

బెంగళూరు, 20:: విదేశాల నుంచి కొరియర్ ద్వారా డ్రగ్స్ తెప్పించుకుని బెంగళూరులో విక్రయించేందుకు ప్రయత్నించిన ఇద్దరిని బెంగళూరు ఇంటర్నేషనల్ ఎయిర్‌పోర్టు కస్టమ్స్ అధికారులు అరెస్టు చేశారు. వీరి నుంచి రూ. 9. 82 కోట్ల విలువైన మాదక ద్రవ్యాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు కస్టమ్స్ అధికారులు శనివారం ఒక ప్రకటన విడుదల చేశారు. స్వాధీనం చేసుకున్నవాటిలో ఏడుకోట్ల విలువైన హెరాయిన్ ఉండగా రూ. 2. 82 కోట్ల విలువ కలిగిన ఎండీఎంఏను గుర్తించారు. విదేశాల నుంచి ఎయిర్‌పోర్టుకు కొరియర్ ద్వారా తెప్పించుకున్నారు. రెండు కొరియర్‌లలో బెల్జియం, జాంబియా నుంచి దుబాయ్ మీదుగా బెంగళూరు ఎయిర్‌పోర్టుకు వచ్చినట్లు గుర్తించారు. సెంట్రల్ ఇంటెలిజెన్స్ అధికారులకు వచ్చిన సమాచారం మేరకు ఎయిర్‌పోర్టు అధికారులను అప్రమత్తం చేసి పకడ్బందీ వ్యూహంతో ఇద్దరిని అరెస్టు చేశామన్నారు. సమగ్ర దర్యాప్తు సాగిస్తున్నామని, వీటివెనుక కారకులెవరనే దిశగా విచారణ సాగిస్తున్నట్లు ప్రకటించారు.

# దేశానికి ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరం : సీఎం కేసీఆర్



ముంబై, ఫిబ్రవరి 20: దేశంలో జరుగుతున్న రాజకీయ పరిణామాలపై చర్చించాం. దేశంలో రావాల్సిన మార్పులపై చర్చించాం.. ప్రాంతీయ పార్టీలు ఏకతాటిపైకి రావాల్సిన సమయం ఇది.. దేశానికి ప్రత్యామ్నాయ రాజకీయ వేదిక అవసరం అని తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు స్పష్టం చేశారు. ఈ చర్చలు ఆరంభం మాత్రమే.. మున్ముందు పురోగతి వస్తుందన్నారు. త్వరలోనే అన్ని ప్రాంతీయ పార్టీలతో సమావేశమై భవిష్యత్ కార్యాచరణను ప్రకటిస్తామని సీఎం కేసీఆర్ పేర్కొన్నారు.

మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ ఠాక్రేతో సమావేశం ముగిసిన అనంతరం సీఎం కేసీఆర్ మీడియాతో మాట్లాడారు. దేశ రాజకీయాలపై చర్చించేందుకే మహారాష్ట్రకు వచ్చాను. కేంద్ర ప్రభుత్వ విధానాలపై చర్చించాం. కేంద్ర సంస్థలను బీజేపీ దుర్వినియోగం చేస్తోంది. వైఖరి మార్చుకోకుంటే బీజేపీకి ఇబ్బందులు తప్పవు అని సీఎం హెచ్చరించారు. హైదరాబాద్ రావాలని ఉద్ధవ్ ఠాక్రేను కోరుతున్నాను. ఇంకా అనేక మంది ప్రాంతీయ పార్టీల నేతలతో చర్చలు త్వరలో హైదరాబాద్‌లో లేదా మరో చోట అందరం నేతలం కలుస్తాం. భవిష్యత్ కార్యాచరణపై చర్చిస్తాం అని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు.

రాష్ట్రంలో చేపట్టిన ప్రాజెక్టులతో తెలంగాణ స్వరూపం మారిపోయింది. తెలంగాణ, మహారాష్ట్ర సోదర రాష్ట్రాలు.



జరుపుతాం. శివాజీ, బాల్ ఠాక్రే వంటి యోధుల స్ఫూర్తితో రాబోయే రోజుల్లో పోరాడుతాం. పటిష్టమైన దేశం కోసం అందరూ కృషి చేయాలి. దేశంలో గుణాత్మకమైన మార్పు అవసరం. అన్ని విషయాలపై ఏకాభిప్రాయానికి వచ్చాం. రాబోయే రోజుల్లో కలిసి పని చేయాలని నిర్ణయించాం. ఈ రెండు రాష్ట్రాల మధ్య ఉమ్మడి సరిహద్దు 1000 కిలోమీటర్లు ఉంది. రెండు రాష్ట్రాలు మంచి అవగాహనతో ముందుకు నడవాల్సిన అవసరం ఉంది. 75 ఏండ్ల స్వాతంత్ర్యం తర్వాత కూడా దేశంలో అనేక సమస్యలు నెలకొన్నాయి అని సీఎం కేసీఆర్ తెలిపారు.

## నేడు విశాఖ నౌకాదళ కేంద్రంలో నిర్వహించే రివ్యూకు రాష్ట్రపతి హాజరు...

విశాఖ, ఫిబ్రవరి 20. ఈ నెల 21 విశాఖ నౌకాదళ కేంద్రంలో నిర్వహించే రివ్యూకు కోవింద్ హాజరవుతారు. రాష్ట్రపతితోపాటు కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్, ఆంధ్రప్రదేశ్ గవర్నర్ బిశ్వభూషణ్ హరిచందన్, ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి, త్రివిధ దళాల ఉన్నతాధికారులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విశాఖలో పోలీసులు పటిష్ఠ బందోబస్తు ఏర్పాటు చేశారు. సాయుధ దళాల సుప్రీం కమాండర్‌గా వ్యవహరించే రాష్ట్రపతి.. తన పదవీకాలంలో ఒకసారి నౌకాదళం సమీక్ష నిర్వహిస్తారు. ఈ సందర్భంగా విశాఖపట్నంలో పెద్ద ఎత్తున ఏర్పాట్లు చేశారు.రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సాయంత్రం 5.30 గంటలకు భువనేశ్వర్ నుంచి ప్రత్యేక విమానంలో విశాఖపట్నం చేరుకుంటారు. ఆయనకు ఆహ్వానం పలికేందుకు ఏపీ సీఎం జగన్ సాయంత్రం 4.45 గంటలకు విశాఖపట్నం విమానాశ్రయానికి వస్తారు. ఐఎన్ఎస్ డేగా వద్ద రాష్ట్రపతికి స్వాగతం పలికిన అనంతరం సాయంత్రం 5.55 గంటలకు సీఎం కడపకు వెళ్లిపోనున్నారు. రాష్ట్రపతి ఐఎన్ఎస్ డేగా నుంచి తూర్పు నౌకాదళ ప్రధాన కార్యాలయంలో ఏర్పాటు చేసిన బసకు వెళ్తారు.సోమవారం ఉదయం 9.30 గంటలకు ఫ్లీట్ రివ్యూ ప్రారంభం కానున్నది. ఈ రివ్యూలో ఇండియన్ కోస్ట్ గార్డ్, షిప్పింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, చెన్నైలోని నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ ప్లాట్‌ఫాంలతో పాటు 60కి పైగా నౌకలు, జలాంతర్గాములు ఫ్లీట్ రివ్యూలో పాల్గొంటాయి. సమీక్ష అనంతరం ఫిబ్రవరి 25 నుంచి మార్చి 4 వరకు బహుళ-జాతి నౌకాదళ వ్యాయామం జరుగుతుందని, దీని కోసం భారతదేశం 45 దేశాలను ఆహ్వానించినట్లు ఇండియన్ నేవీ అధికారులు తెలిపారు. ఇలాంటి ఫ్లీ రివ్యూ చివరిసారిగా 2016లో జరిగింది. దేశానికి స్వాతంత్ర్యం పొందిన 75 సంవత్సరాలకు గుర్తుగా ఈ ఏడాది భారత నావికాదళం అనే థీమ్‌తో ఫ్లీట్ రివ్యూ చేపడుతున్నారు. స్వాతంత్ర్యం సిద్ధించిన తర్వాత ఇప్పటి వరకు 11 నౌకాదళం సమీక్షలు జరిగాయి.

## త్వరలో మా అజెండా ప్రకటిస్తాం- సీఎం కేసీఆర్



ముంబై,ఫిబ్రవరి 20.: 1969 ఉద్యమ సమయం నుంచి శరద్ పవార్ తెలంగాణకు మద్దతు ప్రకటించారని.. అప్పటి నుంచి ఇప్పటి వరకు కూడా ఆయన తెలంగాణకు మద్దతు ఇస్తూనే ఉన్నారని సీఎం కేసీఆర్ స్పష్టం చేశారు. ముంబైలో శరద్ పవార్‌తో భేటీ అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడిన సీఎం కేసీఆర్.. అతి చిన్న వయసులోనే సీఎంగా పాలన సాగించిన ఘనత శరద్ పవార్‌ది అని కొనియాడారు.

దేశంలోనే శరద్ పవార్ సీనియర్ నేత. దేశం ప్రస్తుతం సరైన మార్గంలో నడవడం లేదు. దళితుల వికాసం లేదు. స్వాతంత్ర్యం వచ్చిన ఇన్నేళ్ల తర్వాత కూడా దేశంలో సరైన పాలన లేదు. అందుకే దేశం కోసం.. సరైన అజెండ ఉండాలి. దేశంలోనే అత్యంత అనుభవం ఉన్న నేత శరద్ పవార్. ఖచ్చితంగా తమతో కలిసి పనిచేస్తా అన్నారు. అందరం మళ్లీ భేటీ అవుతాం. ఇంకా ఇతర నేతలతో కూడా మాట్లాడి ముందుకు వెళ్తాం. అందరినీ కలుపుకొని వెళ్తాం. కొన్ని రోజుల తర్వాత ప్రజల ముందు మా అజెండ పెడతాం.. మా కార్యచరణ ఏంటో త్వరలోనే తెలియజేస్తాం.. అని సీఎం కేసీఆర్ తెలిపారు.

## ములుగు జిల్లాలో పెద్దపులి సంచారం..భయాందోళనలో ప్రజలు

ములుగు, 20: జిల్లాలో పెద్దపులి సంచారం కలకలం రేపుతున్నది. మంగపేట మండల పరిధిలో పాకాల కొత్తగూడ సమీప అడవుల్లో పెద్దపులి సంచరించింది.

సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు మంగపేట అటవీ రేంజ్ పరిధిలో అడవులను ఆనుకొని ఉన్న గూడాల ప్రజలను అప్రమత్తం చేశారు.ఎవరు కూడా ఒంటరిగా ప్రయాణం చేయొద్దన్నారు. రాత్రిపూట అవసరం అయితేనే బయటకు రావాలని సూచించారు. పులి ఎప్పుడు ఎవరిపై దాడి చేస్తుందేమోనని ప్రజలు భయం భయంగా గడుపుతున్నారు.




# భరతమాత రక్షణలో 'పరమవీర చక్ర' విజేతలు

**(అసమాన ధైర్యసాహసాలతో భారతమాత రక్షణలో రక్తం ఒలకబోసిన పరమవీర చక్ర పురస్కార విజేతలు)**

దేశ రక్షణ, దేశ భద్రతలో అత్యుత్తమ ధైర్యసాహసాలు ప్రదర్శించి ప్రాణాలు సహితం పణంగా పెట్టి యుద్ధ సమయాల్లో అసమాన వీరత్వంతో శత్రువులను నిలువరించి, హతమార్చి, అత్యంత ధీరత్వాన్ని చూపిన భారత త్రివిధ దళాలకు చెందిన సైనికులకు ప్రకటించే అత్యుత్తమ సైనిక సాహసవీరుల పురస్కారాన్ని 'పరమ వీర చక్ర (పివిసీ)' అవార్డుగా పిలవడం మనందరికీ తెలుసు. స్వతంత్ర భారతావనిలో ఇప్పటి వరకు పరమవీర చక్ర బిరుదును పొందిన 21 మంది వీర జవానులను దేశభక్తితో గుర్తు చేసుకునే ప్రయత్నం చేద్దాం. ప్రథమ పరమవీర చక్ర పురస్కారాన్ని పొందిన వీరజవాను మేజర్ సోమనాథ్ శర్మ సమీప బంధువైన సావిత్రి ఖనోల్కర్ ఈ పతకాన్ని 1950లో రూపొందించారు. భారత ప్రభుత్వం ఇప్పటి వరకు ప్రకటించిన 21 పరమవీర చక్ర అవార్డుల్లో 20 మంది ఇండియన్ ఆర్మీకి చెందిన సైనికులు ఉండగా, ఒక వాయుసేన వీరుడికి అందించగా, వారిలో 14 మంది జవాన్లకు మరణానంతరం ప్రకటించడం జరిగింది. ఇండో – పాక్ పోరులో ధీరత్వాన్ని ప్రదర్శించిన 16 మంది జవాన్లను పరమవీర చక్ర అవార్డు వరించింది.

**1. మేజర్ సోమనాథ్ శర్మ:**

భారతదేశ మిలటరీ చరిత్రలో తొలి పరమవీర చక్ర అవార్డు పొందిన మేజర్ సోమనాథ్ శర్మ (03 నవంబర్ 1947) కుమావున్ రెజిమెంట్‌కు చెందిన సైనికుడు. శ్రీనగర్ బద్గామ్ విమానాశ్రయంపై జరిగిన పాకిస్థానీ శత్రుదాడిని విజయవంతంగా నిలురించి దేశరక్షణలో మేజర్ సోమనాథ్ ప్రాణాలు అర్పించారు. 26 జనవరి 1950న తొలి పరమ వీర చక్ర అవార్డును మరణానంతరం భారత ప్రభుత్వం మేజర్ సోమనాథ్ శర్మకు ప్రకటించి, వారి కుటుంబ సభ్యులకు భారత రాష్ట్రపతి అందించారు.

**2. నాయక్ జదూనాథ్ సింగ్:**

రాజ్‌పూత్ రెజిమెంట్‌కు చెందిన జదూనాథ్ సింగ్ (06 ఫిబ్రవరి 1948) దేశ సరిహద్దులో శత్రు సేనలను నిలువరిస్తూ, జవాన్లను రక్షిస్తూ, తన ప్రాణాలను సహితం అర్పించిన వీర జవానుకు మరణానంతరం పివిసీ పురస్కారం ప్రకటించి అందించారు.

**3. లెఫ్టినెంట్ రామ రగోబా రాణె:**

బాంబే ఇంజనీర్ రెజిమెంట్‌కు చెందిన లెఫ్టినెంట్ రామ రగోబా రాణె (08 ఏప్రిల్ 1948) అత్యంత ధైర్యసాహసాలతో రజోరీ సరిహద్దు ప్రాంతంలో శత్రు పక్షాలు సృష్టించిన రోడ్డు అడ్డంకులను, మైన్స్‌ను తొలగిస్తూ, మన సైన్యం ముందు నడవడానికి, శత్రువులపై విజయవంతంగా దాడి చేయడానికి ఆర్ ఆర్ రాణె ప్రాణాలను పణంగా పెట్టి అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించిన కారణంగా పివిసీ పురస్కారాన్ని అందించారు.

**4. హవల్దార్ మేజర్ పిరూ సింగ్:**

రాజ్‌పుతానా రెజిమెంట్‌కు చెందిన పిరూ సింగ్ (18 జూలై 1948) ఒక్కడుగా శత్రు స్థావరాలను నాశనం చేస్తూ ముందుకు సాగుతూ శత్రు తూటాలకు చిక్కి వీరమరణం పొందారు.

**5. లాన్స్ నాయక్ కరమ్ సింగ్:**

సిక్ రెజిమెంట్ జవాను కరమ్ సింగ్ (13 అక్టోబర్ 1948) భారత సరిహద్దు స్థావరాలను కాపాడుతూ తనను సమీపించిన ఇద్దరు శత్రువులపై ధైర్యంగా దాడి చేసి వీరమరణం పొందారు.

**6. కెప్టెన్ గురుబచ్చన్ సింగ్ సలారియా:**

గోర్కా రైఫిల్స్‌కు చెందిన వీరజవాను గురుబచ్చన్ (05 డిసెంబర్ 1961) ఐరాస శాంతి దళంలో భాగంగా 40 మంది శత్రువులను కాల్చి వేసి, వైరి వర్గాలకు చెందిన రెండు కార్లను ధ్వంసం చేసి చివరకు తుది శ్వాసవిడిచారు.

**7. మేజర్ ధన్‌సింగ్ తాపా:**

గోర్కా రైఫిల్స్ సైనికుడైన (21 అక్టోబర్ 1962) ధన్‌సింగ్ తాపా లడక్ సరిహద్దులో చైనా దాడిని ఎదిరించి, పలు శత్రు సైనికులను హతమార్చి, శత్రువులకు దొరికి పోయిన తరువాత కొంత కాలానికి విడుదల చేయబడ్డారు.

**8. సుబెదార్ జోగిందర్ సింగ్;**

సిక్ రెజిమెంట్‌కు వీరజవాను జోగిందర్ సింగ్ (20 అక్టోబర్ 1962) తాంగ్‌పెంగ్ లా సరిహద్దు ప్రాంతంలో చైనా సైనికులను ఎదిరిస్తూ, శత్రుసైనికులను హతమార్చుతూ చివరకు వీరమరణం పొందారు.

**9. మేజర్ శైతాన్ సింగ్:**

కుమావున్ రెజిమెంట్‌కు జవాన్ శైతాన్ సింగ్ (18 నవంబర్ 1962) చైనాతో పోరులో వీరత్వాన్ని ప్రదర్శించి తన సైన్యాన్ని కాపాడుతూనే అమరత్వం పొందారు.

**10. లెఫ్టినెంట్ కల్నల్ ఏ బి తారాపోర్:**

పూనె హార్స్ సైనికుడు తారాపోర్ (11 సెప్టెంబర్ 1965) 1965 ఇండో – పాక్ యుద్ధంలో వీరత్వాన్ని ప్రదర్శించి తీవ్రంగా గాయపడ్డారు.

**11. హవల్దార్ అబ్దుల్ హమీద్:**

గ్రెనడీర్స్ రెజిమెంట్‌కు చెందిన జవాన్ అబ్దుల్ హమీద్ (10 సెప్టెంబర్ 1965) కరన్ సరిహద్దు సెక్టర్లో పాకిస్థాన్ కుట్రను భగ్నం చేస్తూ వీరత్వాన్ని ప్రదర్శించి గాయపడ్డారు.

**12. లాన్స్ నాయక్ అల్బర్ట్ ఎక్కా:**

గార్డ్ రెజిమెంట్‌కు చెందిన వీరుడు ఎక్కా (04 డిసెంబర్ 1971) ఇండో – పాక్ యుద్ధంలో శత్రువులను విజయవంతంగా ఢీ కొంటూ వీరత్వాన్ని ప్రదర్శించారు.

**13. ఫ్లయింగ్ ఆఫీసర్ నిర్మల్‌జీత్ సింగ్ షెకాన్:**

ఫ్లయింగ్ బుల్లెట్స్‌కు చెందిన జవాను నిర్మల్‌జీత్ (14 డిసెంబర్ 1971) శ్రీనగర్‌లో శత్రువుల రెండు విమానాలను కూల్చి వేశారు. ఈ క్రమంలో తన విమానం కూలిపోయి వీరమరణం పొందడం దురదృష్టకరం.

**14. లెఫ్టినెంట్ అరుణ్ కెటర్పాల్:**

పూనె హార్స్‌కు చెందిన జవాను అరుణ్ (16 డిసెంబర్ 1971) 1971 యుద్ధంలో అనేక మంది శత్రువులను హతమార్చి వీరమరణం పొందారు.

**15. మేజర్ హోషియార్ సింగ్:**

గ్రెనడీర్స్‌కు చెందిన వీరజవాను హోషియార్ సింగ్ (17 డిసెంబర్ 1971) శత్రువులను నిలువరిస్తూ, తన స్థావరాన్ని కాపాడుతూ, కాల్పుల విరమణ వరకు నిలువరించి వీరత్వాన్ని ప్రదర్శించారు.

**16. నాయబ్ సుబెదార్ బాణా సింగ్:**

జె అండ్ కె లైట్ ఇన్‌ఫాంట్రీ జవాన్ బాణా సింగ్ (1987) పాకిస్థానీ చొరబాటు దారులను ధైర్యంగా ఎదుర్కొని దేశాన్ని రక్షించి అద్వితీయ వీరత్వాన్ని ప్రదర్శించారు.

**17. మేజర్ రామస్వామి పరమేశ్వరమ్:**

మహర్ రెజిమెంట్‌కు చెందిన రామస్వామి (25 నవంబర్ 1987) తీవ్రవాది కాల్పులలో గాయపడినప్పటికీ వారిని ఎదిరించి హతమార్చి తుదిశ్వాస విడిచారు.

**18. కెప్టెన్ విక్రమ్ బాత్రా:**

జె అండ్ కె రెజిమెంట్ వీరుడు విక్రమ్ (07 జూలై 1999) కార్గిల్ యుద్ధంలో శత్రుస్థావరాలను ఆక్రమిస్తూ, తన సహచరున్ని కాపాడే క్రమంలో వీరమరణం పొందారు.

**19. లెఫ్టినెంట్ మనోజ్ కుమార్ పాండే:**

గోర్కా రైఫిల్స్ వీరుడు మనోజ్ కుమార్ (02 జూలై 1999) శత్రువులను బటాలిక్ ప్రాంతంలో నిలువరిస్తూ, ముందడుగు వేస్తూ అత్యుత్తమ వీరత్వాన్ని ప్రదర్శించారు.

20. గ్రెనేడీర్ యోగేంద్ర సింగ్ యాదవ్:

గ్రెనేడీర్ రెజిమెంట్ వీరుడు యోగేంద్ర సింగ్ కార్గిల్ పోరులో భాగంగా (03 జూలై 1999) టైగర్ హిల్ స్వాధీనం చేసుకొనుటలో తూటాలు దూరినా 60 అడుగుల పైకి చేరి నలుగురు శత్రువులను హతమార్చారు.

21. రైఫిల్‌మెన్ సంజయ్ కుమార్:

జె అండ్ కె రైఫిల్స్ వీర సైనికుడు సంజయ్ కుమార్ (04 జూలై 1999) లడక్ వ్యాలీలో ముగ్గురు శత్రువులను హతమార్చి అత్యంత ధైర్యసాహసాలు ప్రదర్శించారు.

యుద్ధక్షేత్రంతో వీరుడిలా నిలబడి శత్రువులకు సింహస్వప్నమై భరతమాత రక్షణలో ధీరత్వాన్ని ప్రదర్శించి, దేశ భద్రతకు తమ ప్రాణాలు సైతం అర్పించడానికి సిద్దపడి అడుగు ముందుకు వేసిన అసమాన్య జవానులను 'పరమవీర చక్ర' వీరులుగా గుర్తించి, పురస్కారం అందజేసి, దేశ పౌరులు హృదయపూర్వక కృతజ్ఞతలను అందిస్తున్నారు. అలాంటి అత్యుత్తమ దేశభక్తుల త్యాగమయ జీవితాలు మనందరికి మార్గదర్శనం కావాలని కోరుకుందాం.



– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

# 26వ తేదీన "వీర్-బాల్-దివస్"గా జరుపుకోవాలనే నిర్ణయం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:దేశవ్యాప్తంగా ఉన్న ప్రముఖ సిక్కులతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఈరోజు 7–లోక్ కళ్యాణ్ మార్గ్ లో సమావేశమయ్యారు. సిక్కు సమాజ సంక్షేమం కోసం నిరంతరం చర్యలు తీసుకుంటున్నందుకు,ప్రత్యేకంగా డిసెంబర్ 26వ తేదీని "వీర్–బాల్–దివస్" గా ప్రకటించడం ద్వారా ఛార్ సాహిబ్జాదే ని గౌరవించినందుకు, సిక్కు సమాజ ప్రతినిధి బృందం ప్రధానమంత్రికి ధన్యవాదాలు తెలియజేసింది. ప్రతినిధి బృందంలోని ప్రతి సభ్యుడు ప్రధానమంత్రిని 'సిరోపావో' మరియు 'సిరి సాహిబ్'లతో సత్కరించారు.

దేశంలోని అనేక ప్రాంతాల ప్రజలకు ఛార్ సాహిబ్‌జాదే చేసిన కృషి, త్యాగం గురించి తెలియదని ప్రధానమంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. పాఠశాలల్లో, పిల్లల ముందు మాట్లాడే అవకాశం దొరికినప్పుడల్లా ఛార్ సాహిబ్‌జాదే గురించే మాట్లాడుతూ ఉంటానని, ఆయన గుర్తు చేసుకున్నారు. డిసెంబర్, 26వ తేదీన "వీర్–బాల్–దివస్" గా జరుపుకోవాలనే నిర్ణయం దేశంలోని నలుమూలల పిల్లలకు వారి గురించి అవగాహన కల్పించడంలో తోడ్పడుతుందని, ఆయన అన్నారు.

తనను సందర్శించడానికి వచ్చినందుకు, సిక్కు సమాజ నాయకులకు ప్రధానమంత్రి కృతజ్ఞతలు తెలిపారు. వారి కోసం తన ఇంటి తలుపులు ఎల్లప్పుడూ తెరిచి ఉంటాయని, ఆయన హామీ ఇచ్చారు. పంజాబ్ లో ఉన్న సమయంలో వారితో తనకున్న అనుబంధాన్ని, కలిసి గడిపిన సమయాన్ని ప్రధానమంత్రి ఈ సందర్భంగా గుర్తు చేసుకున్నారు. సిక్కు కమ్యూనిటీ యొక్క సేవా స్ఫూర్తి గురించి ప్రపంచానికి మరింత అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, ప్రధానమంత్రి కొనియాడారు, సిక్కు సమాజ సంక్షేమానికి తమ ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని ప్రధానమంత్రి పేర్కొన్నారు. ప్రభుత్వం తీసుకున్న పలు చర్యలను ఆయన ఈ సందర్భంగా వారికి వివరించారు. ఆఫ్ఘనిస్తాన్ నుండి గురు గ్రంథ సాహిబ్ ను పూర్తి గౌరవ లాంఛనాలతో తిరిగి తీసుకురావడానికి చేసిన ప్రత్యేక ఏర్పాట్లపై ఆయన చర్చించారు. సిక్కు యాత్రికుల కోసం కర్తార్ పూర్ సాహిబ్ కారిడార్ ను తెరవడానికి దౌత్య మార్గాల ద్వారా ప్రభుత్వం తీసుకున్న చర్యల గురించి కూడా ఆయన వివరించారు.

"వీర్–బాల్–దివస్" ను జరుపుకోవాలనే నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న పిల్లలకు ఛార్ సాహిబ్జాదే త్యాగం గురించి తెలుసుకునేలా చేస్తుందని శ్రీ మంజీందర్ సింగ్ సిర్సా అన్నారు. సింగ్ సాహిబ్ గియాని రంజీత్ సింగ్, జతేదార్ తఖ్త్ శ్రీ పాట్నా సాహిబ్ మాట్లాడుతూ, కర్తార్ పూర్ సాహిబ్ కారిడార్‌ను తిరిగి తెరవడం; లంగర్ పై జి.ఎస్.టి. ని తొలగించడం వంటి చర్యలు తీసుకున్నందుకు, ప్రధానమంత్రి కి ధన్యవాదాలు తెలియజేశారు. సిక్కు సమాజం కోసం ప్రధానమంత్రి తీసుకున్న అనేక చర్యలు ఆయన హృదయ పూర్వకంగా సిక్కు అభిమాని అని తెలియజేస్తున్నాయని వారు పేర్కొన్నారు. స్వాతంత్ర్యానంతరం దేశవిభజన సమయంలో భారీ సంఖ్యలో తమ ప్రాణాలను త్యాగం చేసిన సిక్కు సమాజానికి తగిన గుర్తింపు లభించడం ఇదే తొలిసారి అని, జాతీయ మైనారిటీ కమిషన్, మాజీ అధ్యక్షులు శ్రీ శ్రీ తర్లోచన్ సింగ్ అన్నారు. సిక్కు సమాజం చేసిన కృషిని ప్రపంచ స్థాయికి తీసుకెళ్లినందుకు ప్రధానమంత్రి కి వారు ధన్యవాదాలు తెలియజేశారు.

# రైతులు దాదాపు 85% మంది చిన్న మరియు సన్న కారు రైతులు ఈ పథకంలో నమోదు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:ప్రధాన మంత్రి ఫసల్ బీమా యోజన (ఖఓఈఃజ) రాబోయే ఖరీఫ్ 2022 సీజన్‌తో దాని అమలులో 7వ సంవత్సరంలోకి విజయవంతంగా ప్రవేశించింది, 18 ఫిబ్రవరి 2016న మధ్యప్రదేశ్‌లోని సెహోర్‌లో ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ దీనిని ప్రారంభించినప్పటి నుంచి అమల్లోకి వచ్చి 6 సంవత్సరాలు పూర్తయింది.భారత ప్రభుత్వ ప్రధాన పథకం ఖఓఈఃజ ప్రకృతి వైపరీత్యాల వల్ల సంభవించే పంట నష్టం/నష్టాన్ని ఎదుర్కొంటున్న రైతులకు ఆర్థిక సహాయాన్ని అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఖఓఈఃజ కింద 36 కోట్లకు పైగా రైతు దరఖాస్తు బీమా అయ్యాయి, 2022 ఫిబ్రవరి 4 నాటికి ఈ పథకం కింద ఇప్పటికే ఎఔఖ 1,07,059 కోట్లకు పైగా క్లెయిమ్‌లు చెల్లించారు6 సంవత్సరాల క్రితం ప్రారంభించబడిన ఈ పథకం 2020లో రైతుల స్వచ్ఛంద భాగస్వామ్యం కోసం పునరుద్ధరించారు. పంట బీమా యాప్, సిఎస్‌సి కేంద్రం లేదా సమీప వ్యవసాయ అధికారి ద్వారా ఏదైనా సంఘటన జరిగిన 72 గంటలలోపు పంట నష్టాన్ని నివేదించడానికి రైతుకు ఈ విధానం సౌకర్యంగా ఉంది, క్లెయిమ్ ప్రయోజనం ఎలక్ట్రానిక్‌గా అర్హతగల రైతు బ్యాంకు ఖాతాలకు బదిలీ చేస్తారు.

PMFB నేషనల్ క్రాప్ ఇన్సూరెన్స్ పోర్టల్ (NCIP)తో భూ రికార్డుల ఏకీకరణ, రైతులను సులభంగా నమోదు చేసుకోవడానికి క్రాప్ ఇన్సూరెన్స్ మొబైల్ యాప్, ఔఅఎఖ పథకం ద్వారా రైతు ప్రీమియం చెల్లింపు, సబ్సిడీ విడుదల మాడ్యూల్,ఇంకా ఔఅఎఖ ద్వారా క్లెయిమ్ విడుదల మాడ్యూల్ వంటి కొన్ని ముఖ్య లక్షణాలు..

రాష్ట్ర/జిల్లా స్థాయి గ్రీవెన్స్ కమిటీల ద్వారా, ఈ పథకం రైతులు తమ ఫిర్యాదులను అట్టడుగు స్థాయిలో సమర్పించేందుకు వీలు కల్పిస్తుంది. ప్రతి సంవత్సరం రెండుసార్లు జరుపుకునే పంటల బీమా వారం, ఖఓఈఃజ పాఠశాల, సోషల్ మీడియా ప్రచారాలు, టోల్–ఫ్రీ హెల్ప్ లైన్, ఇమెయిల్ కమ్యూనికేషన్ వంటి ఎఇఅ కార్యక్రమాల ద్వారా రైతు ఫిర్యాదులను గుర్తించడం, పరిష్కరించడం కూడా ఇందులో ఉంది.

పథకంలో నమోదు చేసుకున్న రైతుల్లో దాదాపు 85% మంది చిన్న, సన్నకారు రైతులు కావడంతో, ఈ పథకం అత్యంత బలహీనమైన రైతులకు ఆర్థిక సహాయం అందించగలిగింది. భారత ఆర్థిక మంత్రి శ్రీమతి నిర్మలా సీతారామన్ ఇటీవల చేసిన తన 2022–23 బడ్జెట్ ప్రసంగంలో చేసిన ప్రకటనను అనుసరించి పంటల బీమా కోసం డ్రోన్‌ల వినియోగంపై పథకాన్ని సజావుగా అమలు చేయడానికి సాంకేతికతను మరింత బలోపేతం చేస్తుంది.

# ఆర్‌సిఎస్ ఉడాన్ పథకం కింద ఢిల్లీ-ఖజురహో మధ్య మొదటి డైరెక్ట్ విమాన సర్వీసు ప్రారంభం

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:దేశ రాజధాని ఢిల్లీ వారసత్వ నగరంగా గుర్తింపు పొందిన ఖజురహో మధ్య ఈరోజు నేరుగా విమాన సర్వీసులు ప్రారంభమయ్యాయి. దీనితో, ఉడాన్–ఆర్‌సిఎస్ పథకం కింద విమాన సర్వీసులు నడుస్తున్నమార్గాల సంఖ్య 405కి చేరింది. పనిచేస్తాయి. ఆర్‌సిఎస్ – ఉడాన్ 3.0 కింద ఢిల్లీ–ఖజురహో–ఢిల్లీ మార్గాన్ని స్పైస్‌జెట్ పొందింది.

ప్రారంభ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా, పౌర విమానయాన మంత్రిత్వ సంయుక్త కార్యదర్శి శ్రీమతి ఉషా పాధీ, స్పైస్‌జెట్ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ శ్రీ అజయ్ సింగ్, ఖజురహో పార్లమెంట్ సభ్యులు శ్రీ విష్ణు దత్ శర్మ, , మధ్యప్రదేశ్ శాస్త్ర సాంకేతిక ఎంఎస్‌ఎంఈ శాఖ మంత్రి శ్రీ ఓం ప్రకాష్ సఖలేచా, మల్హారా శాసనసభ సభ్యులు శ్రీ కున్వర్ ప్రద్యుమ్న సింగ్ లోధి మరియు అనేక ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

స్పైస్‌జెట్ సంస్థ వారంలో 2 రోజులు ఈ మార్గంలో విమానాలు నడుపుతుంది. విమాన సర్వీసు శుక్రవారం మరియు ఆదివారం అందుబాటులో ఉంటాయి. తక్కువ దూర ప్రాంతాల కోసం అనువుగా ఉండే ఖ400 తరహా 78–సీట్ల టర్బో ప్రాప్ విమానాలను ఈ మార్గంలో నడుపుతారు. భారతదేశపు అతిపెద్ద ప్రాంతీయ రవాణా సంస్థగా స్పైస్‌జెట్ గుర్తింపు పొందింది. ఉడాన్ పథకం అమలులో స్పైస్‌జెట్ ప్రధాన పాత్ర పోషిస్తోంది. ఉడాన్ పథకం కింద 14 ఉడాన్ గమ్యస్థానాలను దేశంలోని వివిధ ప్రాంతాలకు కలుపుతూ స్పైస్‌జెట్ సంస్థ ప్రతిరోజు 65 విమానాలను నడుపుతోంది. ప్రస్తుతం స్పైస్‌జెట్ మధ్యప్రదేశ్‌లోని గ్వాలియర్ మరియు జబల్‌పూర్ విమానాశ్రయాలకు సేవలు అందిస్తోంది. స్పైస్‌జెట్ 15వ ఉడాన్ గమ్యస్థానంగా ఖజురహో ఉంటుంది.

ఈ సందర్భంగా శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా మాట్లాడుతూ "ఖజురహో ప్రపంచానికి గర్వకారణం. ఇది మధ్యప్రదేశ్ సాంస్కృతిక మరియు కళా నైపుణ్యం మరియు మతపరమైన వైవిధ్యానికి ప్రతీక. మధ్యప్రదేశ్ చరిత్ర, వర్తమానం మరియు భవిష్యత్తులో ఖజురహో గణనీయమైన ప్రాముఖ్యతను కలిగి ఉంది." అని అన్నారు.

"ఖజురహోతో పాటు మధ్యప్రదేశ్‌లో ఇండోర్, భోపాల్, గ్వాలియర్ మరియు జబల్‌పూర్‌లతో నాలుగు విమానాశ్రయాలు ఉన్నాయి. గత 7 నెలల్లో మధ్యప్రదేశ్‌లో విమాన సర్వీసుల సంఖ్య వారానికి 40% మేరకు పెరిగాయి. 2022 18 ఫిబ్రవరి నాటికి వారానికి 759 విమానాలు నడుస్తున్నాయి. అంతే కాకుండా, ఖజురహోలో రెండు కొత్త ఎఫ్‌టిఓలు (ఫ్లైట్ ట్రైనింగ్ ఆర్గనైజేషన్లు) ఏర్పాటవుతాయి. వీటిలో వాణిజ్య పైలట్లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. 2024–25 నాటికి 100 విమానాశ్రయాలను నిర్మించాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. 1,000 కొత్త విమాన మార్గాలను అందుబాటులోకి తెచ్చేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. దీనిలో భాగంగా ఇప్పటి వరకు, 65 విమానాశ్రయాల నిర్మాణం పూర్తయింది. 403 విమాన మార్గాలు అందుబాటులోకి వచ్చాయి. 2012–13లో ఆరు కోట్ల వరకు ఉన్న విమాన ప్రయాణికుల సంఖ్య 2021–22 నాటికి 14.5 కోట్లకు చేరింది " అని మంత్రి వివరించారు. ప్రధాన మంత్రి ఉడాన్ విజన్ – ఉదే దేశ్ కా ఆమ్ నాగ్రిక్ నినాదానికి తమ మంత్రిత్వశాఖ పూర్తిగా కట్టుబడి ఉందని శ్రీ జ్యోతిరాదిత్య ఎం. సింధియా అన్నారు.

ఖజురహో విమానాశ్రయం 1978లో స్థాపించబడింది. ఇక్కడ నుంచి ఢిల్లీ, ఆగ్రా, వారణాసికి విమాన సర్వీసులు నడుస్తున్నాయి. కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ ఖజురహో విమానాశ్రయంలో 50 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేసింది. విమానాశ్రయంలో ఇన్‌స్ట్రుమెంట్ ల్యాండింగ్ సిస్టమ్, 1,20,000 చదరపు అడుగుల కొత్త టెర్మినల్ బిల్డింగ్, నైట్ ల్యాండింగ్ సదుపాయం, రన్‌వే రీకార్పెటింగ్ మరియు కొత్త ఎటిసి టవర్‌ల లాంటి ఆధునిక సౌకర్యాలు కల్పించబడ్డాయి. ఖజురహో డ్యాన్స్ ఫెస్టివల్ ప్రారంభానికి రెండు రోజుల ముందు ఈ విమానం ప్రారంభమవుతుంది.

నూతనంగా ప్రారంభమైన సర్వీసుతో ఢిల్లీ నుంచి ప్రయాణికులు ఖజురహో ను సందర్శించి నగరం యొక్క చారిత్రక మరియు సాంస్కృతిక వారసత్వాన్ని ఆస్వాదించవచ్చు. ఖజురహో నుంచి ప్రయాణికులు ఇతర నగరాలను సులభంగా ప్రయాణించేందుకు వీలవుతుంది. పర్యాటక మంత్రిత్వ శాఖ ద్వారా ఓఎఅఇ (మీటింగ్‌లు, ప్రోత్సాహకాలు, కాన్ఫరెన్స్/ కన్వెన్షన్‌లు మరియు ఎగ్జిబిషన్‌లు/ ఈవెంట్‌లు) కోసం గుర్తించిన ఐకానిక్ గమ్యస్థానాలలో ఖజుర హోకూడ ఉంది

# పక్షిలా గిరికీలు కొడుతూ.. సముద్రంలో కూలిపోయిన హెలికాప్టర్..

అమెరికా, ఫిబ్రవరి 20: ఓ హెలికాప్టర్ ఎగురుతూ ఉండగానే ఉన్నట్టుండి సడెన్?గా కూలిపోయింది. ఈ ఘటన అమెరికాలోని ఫ్లోరిడా దగ్గరున్న బీచ్?లో జరిగింది. ఈ యాక్సిడెంట్?లో ఇద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. మియామీ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నిన్న మధ్యాహ్నం తమకు హెలికాప్టర్ క్రాష్? గురించి ఫోన్ కాల్ వచ్చిందన్నారు. ఫెడరల్ ఏవియేషన్ అడ్మినిస్ట్రేషన్ (ఈంం) కూడా ఈ ప్రమాదంపై స్పందించింది. హెలికాప్టర్‌లో ముగ్గురు ప్రయాణికులు ఉన్నారు. ఇద్దరిని ఆసుపత్రికి తరలించారని పోలీసులు తెలిపారు.

పక్షిలా గిరికీలు కొడుతూ.. సముద్రంలో కూలిపోయిన హెలికాప్టర్?

రద్దీగా ఉండే బీచ్‌లో చాలా మంది సరదాగా ఈత కొడుతున్నారు. కాగా వారికి సమీపంలోని హెలికాప్టర్ గుండ్రంగా తిరుగుతూ వచ్చి అట్లాంటిక్ మహాసముద్రంలో పడిపోయింది. హెలికాప్టర్ ఇంజిన్ పవర్ ప్రాబ్లం వల్ల ఇట్లా జరిగి ఉంటుందని తాము ప్రాథమిక అంచనాకు వచ్చామని జూ డిపార్ట్ మెంట్ ఆఫ్ ట్రాన్స్ పోర్టేషన్ మాజీ ఇన్‌స్పెక్టర్ జనరల్ మేరీ స్కియావో తెలిపారు. అయితే.. నేషనల్ ట్రాన్స్ పోర్టేషన్ సేఫ్టీ బోర్డ్ తో కలిసి ఈ ప్రమాదంపై దర్యాప్తు చేస్తామని ఏవియేషన్ అథారిటీ తెలిపింది.

# పటియాలాలో గెలవడం ఖాయం - అమరీందర్ సింగ్

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:కాంగ్రెస్‌ను వీడి పంజాబ్ లోక్ కాంగ్రెస్‌ను స్థాపించిన అమరీందర్ సింగ్ విలేకరులతో మాట్లాడుతూ.. "నేను పటియాలాలో గెలవడం ఖాయం. ఎన్నికల్లో మనం గెలుస్తామని భావిస్తున్నాను.. కాంగ్రెస్ వేరే ప్రపంచంలో జీవిస్తూ తుడిచిపెట్టుకుపోతారన్నారు. భగవంత్ మాన్ దేశ వ్యతిరేకి, ఆయన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు మద్దతు ఇస్తున్నారని అన్నారు. కాగా పంజాబ్ లోక్ కాంగ్రెస్ వ్యవస్థాపకుడు పాటియాలాలో ఓటు వేశారు. తమ పార్టీ మంచి పనితీరు కనబరుస్తోందని, క్షేత్రస్థాయి నుంచి సానుకూల నివేదికలు వస్తున్నాయని మాజీ సీఎం చెప్పారు. ఈసారి రాష్ట్రం బహుముఖ పోటీని చూస్తోందన్నారు. కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉన్న చరణ్‌జిత్ సింగ్ చన్నీ చమ్‌కౌర్ సాహిబ్ , బదౌర్ రెండు స్థానాల నుండి పోటీ చేస్తున్నారు. పంజాబ్ కాంగ్రెస్ చీఫ్ నవజ్యోత్ సింగ్ సిద్ధూ అమృత్‌సర్ (తూర్పు)లో ాంఅ అభ్యర్థి బిక్రమ్ సింగ్ మజిథియా, ఆప్ అభ్యర్థి జీవన్‌జ్యోత్ కౌర్, బీజేపీకి చెందిన జగ్‌మోహన్ సింగ్ రాజుతో తలపడుతున్నారు.

# భారత ఆహార శుద్ధి విధానాలను ఉపయోగించుకోవాలని దుబాయ్ ఎక్స్‌పోలో అంకుర సంస్థలకు పిలుపు

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:భారతదేశంలో పెట్టుబడులకు ఉన్న అనుకూల వాతావరణాన్ని వాడుకోవాలని, వ్యవసాయ, అనుబంధ రంగాలలో అవకాశాలను అందిపుచ్చుకోవాలని దుబాయ్ లో జరుగుతున్న ఎక్స్ పో 2020–దుబాయ్ లో వ్యవవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ అదనపు కార్యదర్శి డాక్టర్ అభిలక్ష లిఖి పిలుపునిచ్చారు. అంకుర సంస్థలు, రైతు ఉత్పత్తుదారు సంస్థలు తమ ప్రతిపాదపనాలు మంత్రిత్వశాఖలకు పంపాలని కోరారు. పెట్టుబడి గ్రాంట్, యాజమాన్య ఖర్చులు ఇవ్వటంతో సహా ఇతర సహాయం అందిస్తామని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.

ఎక్స్ పో 2020 దుబాయ్ లో 'ఆహారం, వ్యవసాయం, జీవనోపాధి' అనే అంశంతో ఎక్స్ పో 2020 దుబాయ్ పకసహోత్సవాలలో లో భారత పెవిలియన్ లో ఆయన మాట్లాడారు. వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ జాయింట్ సెక్రెటరీ శుభా ఠాకూర్, ట్రాక్టర్స్ అండ్ ఫామ్ ఎక్విప్ మెంట్ సంస్థ గ్రూప్ ప్రెసిడెంట్ శ్రీ టీ ఆర్ కేశవన్, కె పి ఎం జి పార్టనర్ శ్రీ శ్రీనివాస్ కూచిభొట్ల తదితరులు కూడా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

ఫిబ్రవరి– మార్చి 2 మధ్య నడుస్తున్న ఆహారం, వ్యవసాయం, జీవనోపాధి పక్షోత్సవాలలో జరిగే వివిధ సదస్సులలో వ్యవసాయ, రైతు సంక్షేమ మంత్రిత్వశాఖ, మత్స్యా భివృద్ధి మంత్రిత్వశాఖ, పశు గణాభివృద్ధి మంత్రిత్వశాఖ, సహకార మంత్రిత్వశాఖ అధికారులు పాల్గొన్నారు. ఈ పక్షోత్సవాలకోసం అనేక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. తృణ ధాన్యాలు, ఆహార శుద్ధి, ఉద్యానవన అభివృద్ధి, పాడి, మత్స్యాభివృద్ధి, సేంద్రీయ వ్యవసాయంలో విస్తృతమైన అవకాశాలున్నాయని తెలియజెప్పేలా ఈ కార్యక్రమాలను రూపొందించారు.

ఈ ప్రదర్శనలో పాల్గొనటంలో ప్రాథమిక లక్ష్యం చిన్న, మధ్య తరహా రైతులు పెద్ద ఎత్తున ఆర్థికంగా ఎదగటానికి, వ్యాపారాన్ని ఎన్నో రెట్లు పెంచుకోవటానికి అవకాశాలు కల్పించటం. అనేక వేదికలు ఒకచోటుకు రావటానికి స్వదేశీ, విదేశీ మార్కెట్ల మధ్య సమన్వయం సాధించటానికి ఈ ప్రదర్శన ఎంతగానో ఉపయోగపడు తుందని డాక్టర్ లిఖి అన్నారు.

వ్యవసాయ, రైతుసంక్షేమ మంత్రిత్వ శాఖ జాయింట్ సెక్రెటరీ శుభా ఠాకూర్ మాట్లాడుతూ, భారత రైతులు ఉత్పత్తి చేసే ఆహార ధాన్యాలు కేవలం భారత్ ను నిలబెట్టటమే కాకుండా ప్రపంచానికే ఆహార భద్రత ఇస్తుందన్నారు. మొదటి వారం తృణ ధాన్యాల మీద దృష్టి సారిస్తున్నట్టు చెప్పారు. ఈ అంతర్జాతీయ వేదిక మీద ఆరోగ్యం, పౌష్టికాహారంలో తృణధాన్యాల పాత్రను, ఔన్నత్యానికి వివరించటానికి ఇది సరైన అవకాశమన్నారు. భారతదేశం తొమ్మిది ప్రధాన తృణధాన్యాలను పండిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా రెండో అతిపెద్ద ఎగుమతిదారుగా కూడా భారత్ కు పేరుంది. 2023 ను అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరంగా ఇటీవలే భారత్ ప్రతిపాదించిన తీర్మానాన్ని 70 దేశాలు మద్దతునివ్వగా ఐక్యరాజ్యసమితి స్వీకరించింది.

భారత ఆర్థిక వ్యవస్థకు వ్యవసాయం, అనుబంధ రంగాలు వెన్నెముకగా నిలవగా మొత్తం ఎగుమతులలో వాటా 19%. 2021–22 లో ఆహార ధాన్యాల ఉత్పత్తి రికార్డు స్థాయిలో 316.06 మిలియన్ టన్నులు ఉంటుందని అంచనావేశారు.

# టీఆర్ఎస్‌లో చేరేందుకు మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు?

సంగారెడ్డి, ఫిబ్రవరి 20: సంగారెడ్డి కాంగ్రెస్ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పార్టీని వీడుతానంటూ చెప్పిన స్టేట్ మెంట్ రాష్ట్ర రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి. రాజీనామా తర్వాత ఆయన దారెటు అన్నది సస్పెన్స్ గా మారింది. జగ్గారెడ్డి టీఆర్ఎస్ లో చేరుతారంటూ ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే చాలా మంది కాంగ్రెస్ ఎమ్మెల్యే టీఆర్ఎస్ లో చేరారు. ఇప్పుడు ఉన్నవారు కూడా టీఆర్ఎస్ వైపే చూస్తున్నారన్న ప్రచారం జరుగుతోంది.ఈ క్రమంలో పెద్దపల్లి జెడ్పీ చైర్మన్ పుట్ట మధు సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం కేసీఆర్ టీఆర్ఎస్ పార్టీ తెలుపులు తెరిస్తే మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు గులాబీ కండువా కప్పుకోవడం ఖాయమని అన్నారు. టీఆర్ఎస్‌లో చేరడానికి శ్రీధర్‌బాబు సిద్ధంగా ఉన్నా.. కేసీఆర్ గేట్లు తెరవడం లేదన్నారు. దళితబంధు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరుగుతోందని, శ్రీధర్‌బాబు అసత్య ప్రచారాలు చేయడం మానుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఇప్పటికైనా నిజాలను గ్రహించి చెంచాగిరీ చేయడం మానుకోవాలని హితవు పలికారు. మధు చేసిన ఈ వ్యాఖ్యలు రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి. కాగా, 2018 ఎన్నికల్లో పుట్టమధుపై కాంగ్రెస్ అభ్యర్థిగా నిలిచిన శ్రీధర్ బాబు గెలుపొందారు.



# ఆశా వర్కర్ల సేవలు మరువలేనివి: మంత్రి జగదీష్ రెడ్డి

సూర్యాపేట, ఫిబ్రవరి 20:: కరోనా నియంత్రణలో ఫ్రంట్ లైన్ వారియర్స్‌గా ఆశా వర్కర్ల సేవలు మరువలేనివని మంత్రి జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆశావర్కర్లకు మంత్రి స్మార్ట్ ఫోన్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో ఆరోగ్య సేవలు మరింత మెరుగుపరచాలనే ఉద్దేశంతోనే స్మార్ట్ ఫోన్ అందిస్తున్నామని తెలిపారు. ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఆశా వర్కర్ల జీతం రూ.4 వేలు మాత్రమే అని, తెలంగాణలో ఆశావర్కర్ల జీతం రూ.9,750కి పెంచామని అన్నారు. వైద్య సేవలు అందించడంలో గుజరాత్, ఉత్తరప్రదేశ్ చివరి స్థానంలో ఉన్నాయన్నారు. దేశంలోనే ప్రజలకు మెరుగైన వైద్యం అందించడంలో తెలంగాణ ముందంజలో ఉందని మంత్రి జగదీష్ రెడ్డి పేర్కొన్నారు.

# నాతో లొల్లెందుకు... అందుకే బయటకు పోతా అంటున్నా: జగ్గారెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 20: కాంగ్రెస్‌లో జగ్గారెడ్డి వివాదం ఇంకా కొనసాగుతోంది. ఆయనను బుజ్జగించేందుకు కాంగ్రెస్ సీనియర్ నేతలు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో జగ్గారెడ్డి మీడియాతో మాట్లాడుతూ "నాతో లొల్లి ఎందుకు.. అందుకే బయటకు పోతా అని అంటున్నా" అని అన్నారు. సిల్లీగా మాట్లాడే అనుచరులుంటే ఇలాగే ఉంటుందని తెలిపారు. ఇంత రాద్ధాంతం జరుగుతుంటే రేవంత్ అనుచరుడు హర్కర వేణు తనను పోతే పోనీ అని అన్నట్లు తెలిసిందన్నారు. గాంధీ భవన్‌లో కూర్చొని ఇలాంటి కామెంట్స్ చేయడం ఏంటి? అని ప్రశ్నించారు. జగ్గారెడ్డి ఎందుకు రోడ్డు ఎక్కాడు అనే దానికి టాగూర్ సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. టీ కప్పులో తుఫాను అన్న పీసీసీ మాటల్లో తప్పు లేదన్నారు. కానీ పంచాయతీ మూలం వెతకడం లేదని తెలిపారు. సోనియా, రాహుల్ అప్పాయింట్‌మెంట్ ఇవ్వకపోతే 15 రోజుల తర్వాత నిర్ణయం తీసుకోనున్నట్లు చెప్పారు. పార్టీ అగ్ర నాయకత్వం మీద తనకేమీ కోపం లేదని తెలిపారు. సోనియా, రాహుల్‌కు ఆవేదన చెప్పుకోవాలన్నదే తన ఆలోచన అని జగ్గారెడ్డి అన్నారు.

# యాదాద్రిలో అద్భుత కట్టడాలు : హీరో శ్రీకాంత్



యాదాద్రి, ఫిబ్రవరి 20:: శ్రీ లక్ష్మీనరసింహస్వామిని ప్రముఖ సినీ హీరో శ్రీకాంత్ దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం స్వామివారి ఆలయంలో అష్టోత్తర పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ.. గతంలో ఉన్న ఆలయానికి ప్రస్తుత ఆలయానికి పొంతనే లేదన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం యాదాద్రి ఆలయాన్ని ఎవరూ ఊహించని రీతిలో అభివృద్ధి చేయడం గొప్ప విషయమన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ఒక యజ్ఞంలా యాదాద్రి అభివృద్ధి చేశారని అన్నారు. అద్భుతమైన కట్టడాలతో యాదాద్రి పునర్నిర్మించారని ఆయన పేర్కొన్నారు. సర్గంలో అడుగుపెట్టినట్టుగా ఉందన్నారు.

తిరుపతి తరహాలో అభివృద్ధి జరగడం అదృష్టంగా భావిస్తున్నట్లు తెలిపారు. చాలా రోజుల తరువాత యాదాద్రికి వచ్చానని అన్నారు. ఆలయం ఇంకా ప్రారంభం కాలేదని, ప్రారంభ అనంతరం చాలా అద్భుతంగా ఉంటుందని తెలిపారు.

# లక్ష మందితో సీఎం కేసీఆర్ సభ..ఏర్పాట్లను పరిశీలించిన మంత్రి హరీశ్‌రావు



సంగారెడ్డి, ఫిబ్రవరి 20: సీఎం కేసీఆర్ పర్యటన కోసం నారాయణఖేడ్ ముస్తాబవుతోంది. సోమవారం సీఎం కేసీఆర్ సంగమేశ్వర, బసవేశ్వర ఎత్తిపోతల పథకాలకు నారాయణ ఖేడ్ లో శంకుస్థాపన చేయనున్నారు. ఈ సందర్భంగా లక్ష మందితో బహిరంగ సభ నిర్వహించనున్నారు. సీఎం బహిరంగ సభ కోసం అన్నిఏర్పాట్లు జరుగుతున్నాయి.

కాగా, సభా ఏర్పాట్లు వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి హరీశ్ రావు ఆదివారం పరిశీలించారు. పార్టీ శ్రేణులకు పలు సూచనలు చేశారు. ఏర్పాట్లు సమన్వయంతో పక్కాగా చేయాలని మంత్రి పేర్కొన్నారు.

# క్రీడా రంగంలోనూ వరంగల్‌కు ఎంతో పేరుంది: ఎర్రబెల్లి




వరంగల్, ఫిబ్రవరి 20:: కళలు సాహిత్యం, చారిత్రక నేపథ్యం ఉన్న వరంగల్ నుంచి ఎంతో క్రీడాకారులు కూడా కీర్తిని గడించారని పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. ఆదివారం హన్మకొండ జవహర్ లాల్ నెహ్రూ ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్ర స్థాయి బ్యాడ్మింటన్ క్రీడో త్సవాలలో ముఖ్య అతిథిగా మంత్రి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి, దేహ దారుఢ్యం కోసం అవసరం అన్నారు. ఆరోగ్యానికి కూడా క్రీడలు దోహదం చేస్తాయని చెప్పారు. వరంగల్ విద్యా, వైద్య రంగాలలో నే గాక, సాహిత్యం, కలలు,సాంస్కృతిక రంగాలు, క్రీడలకు కూడా ఎంతో పేరుందన్నారు. అర్జున పిచ్చయ్య, వెంకటనారాయణ వంటి జాతీయ, అంతర్జాతీయ క్రీడాకారులను మంత్రి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ పసునూరి దయాకర్, మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీలు బండా ప్రకాశ్, బస్వరాజు సారయ్య, ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, నన్నపనేని నరేందర్, గండ్ర వెంకట రమణారెడ్డి, ఎర్రబెల్లి ప్రదీప్ రావు తదితరులు పాల్గొన్నారు.

# నేడు దూరదర్శన్‌లో నావల్ ఫ్లీట్ రివ్యూ

న్యూఢిల్లీ, ఫిబ్రవరి 20:ఫిబ్రవరి 21న జరిగే భారత నావికాదళ ప్రెసిడెన్షియల్ సమీక్షకు సంబంధించి అత్యంత సవాలుగా ఉండే కవరేజీని చేపట్టేందుకు దూరదర్శన్ అనేక ఆవిష్కరణలతో ముందుకు వచ్చింది.

విశాఖపట్నంలో జరిగే కార్యక్రమంలో రాష్ట్రపతి రామ్ నాథ్ కోవింద్ భారత నౌకాదళాన్ని సమీక్షించనున్నారు. ఈ కార్యక్రమంలో దాదాపు 60 నౌకాదళ నౌకలు పాల్గొంటాయి. ఇందులో నేవీ మరియు ఇండియన్ కోస్ట్ గార్డ్, ఇండియన్ మర్చంట్ మెరైన్ నౌకలు, విమానాలు ఉన్నాయి. రివ్యూ 75వ స్వాతంత్ర్య సంవత్సరాన్ని 'ఇండియన్ నేవీ– 75 ఇయర్స్ ఇన్ సర్వీస్ ఆఫ్ ది నేషన్' అనే థీమ్‌తో జరుపుకుంటోంది.

ఈ సంవత్సరం ప్రెసిడెన్షియల్ ఫ్లీట్ రివ్యూ కవరేజీలో దూరదర్శన్ తన క్రెడిట్‌లో అనేక ప్రథమాలను నమోదు చేయనుంది. ఇది నేలపై మరియు నీటిపై ఏర్పాటు చేయబడిన బహుళ కెమెరా యొక్క విస్తారమైన శ్రేణిని కలిగి ఉంటుంది. అవాంతరాలు లేని ప్రసారాన్ని అందించేందుకు కనీసం 30 కెమెరాలతో సహా డ్రోన్‌లు ప్రత్యేక లెన్స్‌లతో భూమి మరియు సముద్రం నుండి ప్రసారాన్ని క్రమబద్ధీకరించడానికి ఉపయోగించబడతాయి.

ఫ్లీట్ రివ్యూలోని వివిధ అంశాలు ఎంకరేజ్, మొబైల్ కాలమ్‌లో స్టీమ్ పాస్ట్, ఫ్లై పాస్ట్ మరియు సెయిల్స్ కవాతు, వివిధ రకాల ఓడల పెద్ద నిలువు వరుసలు మొదలైనవి ఉంటాయి. ఇవన్నీ భూమి మరియు సముద్రం మీద మోహరించిన డీడీ కెమెరాల ద్వారా సంగ్రహించబడతాయి.

దూరదర్శన్ మరియు ఆల్ ఇండియా రేడియో అక్టోబర్ 2021 నుండి ఈ మెగా కవరేజీకి సిద్ధమవుతున్నాయి. బృందాలు భూమి మరియు సముద్రంపై తుది విస్తరణకు ముందు వేదిక చుట్టూ విస్తృతంగా సైట్ సర్వేలు నిర్వహించాయి, విస్తృతమైన రీసెక్‌లను నిర్వహించాయి.

మల్టీ–కెమెరా ఏర్పాటులో కొండలపై అందమైన ప్రత్యేక వాన్టేజ్ పాయింట్లు, ఎత్తైన భవనాలు మరియు విశాఖపట్నం తీరానికి సమీపంలో ఉన్నాయి. ప్రత్యక్ష విజువల్స్ అందించడానికి డీడీ సిబ్బంది అటువంటి 5 క్లిష్టమైన పాయింట్‌లపై ఉంచారు. మొత్తం కవరేజీ హై డెఫినిషన్ ఫార్మాట్‌లో ఉంటుంది.

సముద్రం వద్ద సవాలుతో కూడిన వాతావరణంలో పోరాడడం, బహుళ మరియు క్లిష్టమైన కెమెరా స్థానాలను గుర్తించడం ద్వారా డీడీ ఇంజనీర్ల బృందం భారత నౌకాదళం యొక్క పూర్తి శక్తిని మరియు పరాక్రమానికి జీవం పోస్తుంది. 5 నౌకల్లోని వేడుకలో రాష్ట్రపతి యాచ్ యొక్క లైవ్ షాట్‌లను అందించడానికి డీడీ సిబ్బందిని నియమించారు. ప్రతిష్టాత్మకమైన ఈవెంట్ యొక్క అవాంతరాలు లేని ప్రత్యక్ష ప్రసారాన్ని నిర్ధారించడానికి సముద్రంలో డ్రోన్‌లు, బ్యాక్‌ప్యాక్‌లు, వైర్‌లెస్, సిగ్నల్ స్ట్రీమింగ్ మరియు శాటిలైట్ అప్‌లింక్‌లు జరుగుతున్నాయి.

రాష్ట్రపతి పడవలో, హై డెఫినిషన్ క్యామ్‌కార్డర్‌లు మరియు పిటిజడ్ కెమెరాలు అమర్చబడ్డాయి. వీక్షకుల అనుభవాన్ని మెరుగుపరచడానికి, ప్రత్యేకమైన లెన్స్‌లు మరియు అత్యాధునికమైన హై రిజల్యూషన్ పిటిజడ్ కెమెరాలు ఇన్‌స్టాల్ చేయబడ్డాయి.

ఆల్ ఇండియా రేడియో విశాఖపట్నంలో గ్రాండ్ స్టాండ్ మాస్టర్ కంట్రోల్ రూం ఏర్పాటు చేయబడింది. గ్రాండ్ స్టాండ్ ఆర్‌ఎఫ్, బ్యాక్‌ప్యాక్‌లు, డేటా లింక్‌లు మరియు శాటిలైట్ డౌన్–లింకింగ్‌ని ఉపయోగించి ల్యాండ్ మరియు సీ నుండి అన్ని కెమెరా మూలాలను అందుకుంటుంది.

హై డెఫినిషన్ విజువల్స్ (గ్రాఫిక్స్ మరియు ప్రొఫెషనల్ వ్యాఖ్యాతల బ్యాటరీ ద్వారా మరింత ఆకర్షణీయంగా ఉంటాయి, వీరు ఎయిర్ కంట్రోల్ రూమ్ నుండి ఈవెంట్ జరిగేటప్పుడు హిందీ మరియు ఆంగ్లంలో ప్రతి వివరాలను వివరిస్తారు.

దాదాపు 3 గంటల పాటు నిరంతరాయంగా ప్రత్యక్ష ప్రసార కవరేజ్ డీడీ నేషనల్, డీడీ న్యూస్, డీడీ ఇండియా మరియు డీడీకి సంబంధించిన బహుళ ప్రాంతీయ ఛానెల్‌లలో ఫిబ్రవరి 21 ఉదయం 8.30 నుండి ఈవెంట్‌లు ముగిసే వరకు ప్రసారం చేయబడుతుంది. మా యూట్యూబ్ ప్లాట్‌ఫారమ్‌లలో లైవ్ స్ట్రీమింగ్ ద్వారా మొత్తం కవరేజీ కూడా అందుబాటులో ఉంటుంది.

# మంత్రి పి సబితా ఇంద్రారెడ్డిని కలిసిన నందిహిల్స్ కాలనీ వాసులు



హైదరాబాద్, ఫిబ్రవరి 20: మీర్‌పేట మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందిహిల్స్ 9వ డివిజన్‌లో ఉన్న ప్రజల మౌలిక సమస్యలను పరిష్కరించినందుకు డిప్యూటీ మేయర్ తీగల విక్రంరెడ్డి, డివిజన్ టీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రామిడి నర్సిరెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం విద్యాశాఖ మంత్రి పి సబితా ఇంద్రారెడ్డి నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలిపారు.

రూ.50లక్షలతో రోడ్డు పనులు పూర్తి చేయడం వలన ప్రయాణ సౌలభ్యం మెరుగుపడిందని మంత్రికి వివరించారు. హెచ్ఎం డబ్ల్యూస్ నిధుల నుంచి రూ.50లక్షల నిధులతో మంచి నీటి సమస్యను పరిష్కరించడంతో 300ల కుటుంబాలకు మేలు జరిగిందని మంత్రితో అన్నారు. కాలనీలో ఉన్న సమస్యల పరిష్కారానికి నరంతరం కృషి చేస్తున్న మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డికి ఎప్పుడు రుణ పడి ఉంటామన్నారు.

ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు విష్ణు వర్ధన్ రెడ్డి, కిషన్ నాయక్, ప్రవీణ్ రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, శ్రీనివాస్ రావు, అశ్విని, రామిడి జ్యోతి, రమా తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పథకాలను అర్హులు సద్వినియోగం చేసుకోవాలి : ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి

హైదరాబాద్, ఫిబ్రవరి 20:అర్హులైన ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఎల్బీనగర్ ఎమ్మెల్యే, ఎంఆర్‌డీసీ ఛైర్మన్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి అన్నారు. ఆదివారం ఎల్బీనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఉప్పల్ మండల పరిధిలోని ఎల్బీనగర్ నియోజకవర్గంకు చెందిన కల్యాణ లక్ష్మీ లబ్దిదారులకు చెక్కులను ఎల్బీనగర్ ఎమ్మెల్యే, ఎంఆర్‌డీసీ ఛైర్మన్ దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, ఎమ్మెల్సీ బొగ్గారపు దయానంద్ గుప్తతో కలిసి పంపిణీ చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పథకాలతో పేద ప్రజలకు ఆర్థిక బరోసా లభిస్తోందన్నారు. సీఎం కేసీఆర్ సహాయంతో ఎంతో మంది పేదల కుటుంబాలకు పెండ్లీల భారం తగ్గిందన్నారు.

దేశంలోనే అత్యధికంగా పేదలకు సంక్షేమ పథకాలను అమలు చేస్తున్న తెలంగాణ ప్రభుత్వానికే దక్కిందన్నారు. ప్రతి కుటుంబం గుండెల్లో సీఎం కేసీఆర్ నిలిచిపోతారన్నారు. ఈ సందర్భంగా 48 మంది లబ్దిదారులకు కల్యాణలక్ష్మీ చెక్కులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మండల రెవెన్యూ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజాప్రతినిధుల పిల్లల్ని ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలి



హైదరాబాద్, ఫిబ్రవరి 20: 'మన బస్తీ – మన బడి' కార్యక్రమంతో ప్రభుత్వ స్కూళ్లకు మహర్దశ రానున్నదని, ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దనున్నట్లు పశు సంవర్ధకశాఖ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్ అన్నారు. హైదరాబాద్ పరిధిలో 'మన బస్తీ–మన బడి' అమలుపై మాసబ్‌ట్యాంక్‌లోని తన కార్యాలయంలో హోంమంత్రి మహమూద్ అలీతో కలిసి జిల్లా పరిధిలోని ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, విద్యా శాఖ అధికారులతో శనివారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. 'మన బస్తీ–మన బడి' కార్యక్రమంలో భాగంగా అన్ని పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడంతో పాటు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించనున్నట్లు తెలిపారు. మొత్తం రూ.7,289.54 కోట్లు విడుదల చేసిన సీఎం కేసీఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. హైదాబాద్‌లోని మొత్తం 690 ప్రభుత్వ పాఠశాలల్లో 1.25 లక్షల మంది విద్యార్థులు చదువుతున్నారని.. 'మన బస్తీ –మన బడి' కింద మొదటి విడుతలో 239 పాఠశాలలను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గానికి 10 స్కూళ్ల చొప్పున అత్యవసరంగా చేపట్టాల్సిన పనులను గుర్తించాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా డిజిటల్ విద్య అమలు కోసం ఆయా నియోజకవర్గ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీల సహకారంతో ప్రణాళికలు తయారు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# నేటినిజం లో.. 'స్వీయ పరిచయవేదిక' త్వరలో...

వారం, వారం వర్ధమానులు, ప్రవర్ధమానులు తమ రచనల్ని అందించడానికి అనువైన పత్రికగా భాసిల్లుతున్న 'నేటినిజం" మరో కొత్త శీర్షికకు త్వరలో శ్రీకారం చుట్టబోతోంది. అనేక మంది కవులు, కవయిత్రులు తమ సాహితీ ప్రస్థానాన్ని 'నేటినిజం' స్వాగత తోరణం ద్వారానే ప్రారంభించిన వారున్నారు. ప్రసిద్ధులుగా తమ రచనల ద్వారా పాఠకుల హృదయాల్లో చోటు చేసుకున్న వారం సైతం చాలా మంది క్రమం తప్పకుండా పత్రికను ఆదరించి, ఆశీర్వదిస్తున్నారు.

కొత్తగా కలంపట్టే వారికి ప్రేరణనందించే విధంగా ప్రసిద్ధ కవులు, రచయితలు తమ రచనల ద్వారా 'నేటినిజం'లో ప్రేరణనందించడాన్ని చూస్తున్నాం. సాహిత్య సృజన చేస్తున్న కవులు, కవయిత్రులు, రచయితలు, రచయిత్రులను పరిచయం చేసేందుకు లోగడ 'నేటినిజం' ద్వారా విశేష కృషి జరిగిన విషయం మీకు తెలిసిందే.. ఇదే క్రమంలో కలం పట్టి సామాజిక చైతన్యానికి కృషి చేస్తున్న సృజనకారులు తమకు తామే స్వీయ పరిచయం చేసుకునేందుకు.. 'నేటినిజం' ముందుకు రాబోతున్నది. 'స్వీయ పరిచయ వేదిక' అన్న శీర్షికతో ప్రతివారం సాహితీ కెరటాల ద్వారా అందించాలని సంకల్పిస్తున్నాం..

*ఈ సందర్భంగా దిగువ సూచనలు గమనించి తమ పరిచయాన్ని తామే పంపించగలరని కోరుతున్నాం..*

**సూచనలు:**

**1)** ఇదివరకే తమ రచనల ద్వారా సాహితీ లోకానికి కవులుగా, రచయితలుగా, పరిచయమున్నప్పటికీ.. మీ, మీ మాటల్లోనే మీ గురించి రాసిన పరిచయ వాక్యాలను ఇంకా సమగ్రంగా సాహితీ బంధువులకు తెలియజేసే ఉద్దేశంతో ప్రారంభించబడుతున్న శీర్షిక ఇది. కనుక వాస్తవ విషయాలనే ప్రస్తావిస్తారన్న విశ్వాసముంది. వాస్తవాలనే పంపాలన్న సంగతి చెప్పాల్సిన అవసరం లేదు.

**2)** పేరు, వృత్తి, చిరునామా.. ఇత్యాది విషయాలను మొదట పేరాలో మీకు మీరే పరిచయం చేసుకోవాలి.

**3)** రచనా వ్యాసంగంలోకి కవిగా, రచయితగా ప్రవేశించిన సం॥... తమ తొలి రచన.. ఇత్యాది వివరాలు సంక్షిప్తంగా రాయాలి.

**4)** సాహితీ లోకంలో సృజనకారులుగా అడుగులు వేయడానికి మీకు ప్రేరణనిచ్చింది ఎవరు? వారికి సంబంధించి మీకు ఏ రచన ప్రభావితం చేసింది? వివరాలు సంక్షిప్తంగా రాయాలి.

**5)** ఇప్పటి వరకు రాసిన కవితలసంఖ్య, వ్యాసాల సంఖ్య, కథలు.. ఇతరత్రా ప్రక్రియల్లో మీరు ప్రదర్శిస్తున్న ప్రతిభకు సంబంధించిన వివరాలు–సంక్షిప్తంగా..

**6)** మీరు వెలువరించిన గ్రంథాలు.. ప్రక్రియలు.. ఏయే సంవత్సరాల్లో.. తదితర వివరాలు.. పుస్తకాల పేర్ల జాబితాను పొందుపరచాలి.

**7)** మీరు పొందిన సాహిత్య పురస్కారాలు.. లిస్ట్ పొందు పరువచ్చు. పొందుపరిచే క్రమంలో.. ముఖ్యమైన వాటినే ప్రస్తావించాలి.

**8)** మీరు పొందిన బిరుదులు–వివరాలు–అందించిన సంస్థలు–వాటి వివరాలు

**9)** మీరు రచించిన కవితల్లో/ కథల్లో/ రచనల్లో మీకు బాగా నచ్చింది ఏమిటి? వివరాలు సంక్షిప్తంగా పొందుపరచవచ్చు.

**10)** మీరు పాల్గొన్న సభల్లో మీకు బాగా నచ్చిన సభ.. వివరాలు అందించండి.

**11)** ప్రసిద్ధ కవులు–రచయితలతో సభను పంచుకున్న సభలనూ వివరించవచ్చు.

**12)** మీ ద్వారా సాహితీకారులకు పురస్కారాలు అందిస్తే వివరాలు తెల్పండి.

**13)** మీరు ఏదైనా పత్రికకు కాలమిస్టుగా వ్యవహరిస్తే.. వివరాలు రాయాలి.

**14)** మీరు వెలువరించిన గ్రంథాలకు సంబంధించిన గ్రంథాల టైటిల్ పేజీలను మీకు ఇష్టమైన వాటిని **ఐదు**కు మించకుండా పంపాలి.

**15)** మీ సాహిత్య ప్రస్థానంలో మీరు పాల్గొన్న సభలకు సంబందించిన ఫోటోలు ఉంటాయి. వాటిలో కూడా అతి ముఖ్యమైన వాటిని ఎంపిక చేసుకుని **ఐదింటి**ని మాత్రమే పంపాలి.

**16)** మీ రచనలపై ఏ విశ్వ విద్యాలయంలోనైనా పాఠ్యాంశాలుగా నిర్ణయింపబడితే వాటి వివరాలు ఇవ్వండి.

**17)** మీ రచనలపై ఏ విశ్వవిద్యాలయంలోనైనా పరిశోధనలు జరుగుతున్నట్లయితే వివరాలు.. అందించండి..

**18)** సాహిత్య సంస్థల నిర్వహణలో మీకున్న భాగస్వామ్యం వివరాలు–

**19)** ఇప్పుడొస్తున్న కవిత్వం/ కథలు/ ఇతర సాహిత్యంపై మీ అభిప్రాయం.

**20)** మంచి కవిత్వానికి/ కథకు/ రచనకు ఉండాల్సిన లక్షణాలు.. ఎలా ఉండాలని కోరుకుంటున్నారు?

**21)** ఇప్పుడొస్తున్న అంతర్జాల కవిత్వ సమూహాలు.. కవిత్వ సృజన జరుగుతున్న తీరు తెన్నులపై మీ అభిప్రాయం.

**22)** ఆధునిక సమాజంలో ఏ విధమగు సాహిత్యం/ కవిత్వం/ కథలు రావాలని కోరుకుంటున్నారు?

**23)** మీ లేటెస్ట్ పాస్‌పోర్ట్‌సైజ్ ఫోటో పంపాలి.

**24)** కనీసం ఒక పుస్తకం ప్రచురణ అయిన వారికి మొదట ప్రాధాన్యత ఇవ్వబడును.

పై అంశాల్లో మీకు సంబంధించిన వివరాలు ఉంటేనే మీ పరిచయ వ్యాసంలో పొందుపరచాలి. సంబంధం లేని అంశాలను వదిలేయాలి.. 'ఏమీ లేవు' అని పేర్కొనవలసిన అవసరం లేదు.

వివాదాస్పదమైన విషయాలను రచనలను అసలే ప్రస్తావించకూడదన్న విషయం మీకు తెలియందికాదు.

స్వీయ పరిచయానికి సంబంధించి మీరు ఇంకేమైనా ప్రస్తావించ దలుచుకుంటే ప్రస్తావించవచ్చు.

మీ పరిచయం వ్యాసం మూడు అరఠావులకు మించకూడదు.

బాగా ఆలోచించాకే విశేషాల వివరాలు పొందుపరచాలి. మళ్లీ మార్పులు–చేర్పులు చేయడానికి వీలుండదు.

'నేటినిజం'లో మీ పరిచయాన్ని ముద్రించే విషయంలో తుది నిర్ణయం సంపాదకులదే..

ఏ విధమైన ఉత్తర ప్రత్యుత్తరాలకు.. ఫోన్ సంప్రదింపులకు అవకాశం లేదు.

వీలు వెంబడి క్రమంగా ఒక్కోవారం ఒక్కో సృజనకారుని పరిచయం ప్రచురించడం జరుగుతుంది. మీ వంతు వచ్చేవరకు వేచి ఉంటారన్న విశ్వాసముంది.

**ఇంకా ఆలస్యం దేనికి?**

పై సూచనలు పాటిస్తూ మీ పరిచయ వ్యాసం రాసి పంపండి..

**E-mail : netinizam2020@gmail.com**

– బైస దేవదాసు
సంపాదకులు: 'నేటినిజం' దినపత్రిక
ఎన్ఆర్‌టి–74, జవహర్‌నగర్, హైదరాబాద్–20. సెల్:9000065433

# హైదరాబాద్‌లో భారీ చోరీ.. రూ. 36 లక్షలతో పరారైన ఏటీఎం వ్యాన్ డ్రైవర్

హైదరాబాద్, ఫిబ్రవరి 20: హైదరాబాద్ నగర శివార్లలోని దుండిగల్ లో శనివారం సాయంత్రం భారీ చోరీ జరిగింది. ఏటీఎం కేంద్రాలకు డబ్బును తరలించే వాహన డ్రైవర్ రూ. 36 లక్షల నగదుతో పరారీ అయ్యాడు. వివరాల్లోకి వెళ్తే.. బేగంపేటకు చెందిన రైటర్స్ సంస్థ సిబ్బంది హైదరాబాద్‌తో పాటు శివార్లలోని పలు ఏటీఎం కేంద్రాల్లో నగదు జమ చేస్తుంటారు. అయితే ఈ సంస్థలో 20 రోజుల క్రితమే సాగర్(25) అనే వ్యక్తి డ్రైవర్‌గా చేరారు.

శనివారం మధ్యాహ్నం టీఎస్09 సీవై 3354 నంబర్ గల వాహనంలో రూ. 64 లక్షల నగదుతో కస్టోడియన్లు నితిన్, రంజిత్, గన్‌మెన్ బాబు, డ్రైవర్ సాగర్ కలిసి రైటర్స్ సంస్థ నుంచి బయల్దేరారు. జీడిమెట్లలోని యాక్సిస్ బ్యాంకులో రూ. 13 లక్షల జమ చేశారు. అక్కడ్నుంచి నేరుగా దుండిగల్ సాయిబాబా నగర్‌లోని యాక్సిస్ బ్యాంకు ఏటీఎం వద్దకు సరిగ్గా మధ్యాహ్నం 3:30 గంటలకు చేరుకున్నారు. వాహనంలో నుంచి రూ. 15 లక్షలు తీసుకొని ఏటీఎం వద్దకు వెళ్లారు.

డ్రైవర్ సాగర్ మాత్రం వాహనంలో ఉండిపోయాడు. యూ టర్న్ తీసుకుని వస్తానని గన్‌మెన్‌కు చెప్పి వెళ్లిపోయాడు. ఎంతసేపటికి సాగర్ తిరిగి రాలేదు. అతని ఫోన్ కూడా స్విచ్ఛాఫ్ వచ్చింది. అనుమానం వచ్చి కస్టోడియన్లు, గన్ మెన్ కలిసి దుండిగల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. రూ. 36 లక్షల నగదుతో డ్రైవర్ సాగర్ పారిపోయినట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. సాగర్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు ముమ్మరం చేశారు. నర్సాపూర్ రోడ్డులో వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. నగదు ఉన్న బ్యాగుతో సాగర్ పరారీ అయ్యాడు.

# దేశంలో 175.37 కోట్ల కోవిడ్ వ్యాక్సిన్ డోసుల పంపిణీ

హైదరాబాద్, ఫిబ్రవరి 20:దేశవ్యాప్తంగా కరోనా వ్యాప్తి నివారణకు ప్రభుత్వం పెద్దయెత్తున చర్యలు తీసుకుంటోంది. అందులో భాగంగానే ప్రతి ఒక్కరికీ కోవిడ్ వ్యాక్సిన్ పంపిణీ చేపట్టింది. దేశంలో ఇప్పటి వరకూ 175.37కోట్ల వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేసినట్టు కేంద్ర ఆరోగ్యశాఖ ఒక ప్రకటనలో తెలిపింది. గడిచిన 24 గంటల్లో 30.81 లక్షల కోవిడ్ వ్యాక్సిన్ డోసులను పంపిణీ చేసినట్టు అధికారులు వెల్లడించారు. దేశంలో రికవరీ రేట్ 98.28 శాతం కాగా, గడిచిన 24గంటల్లో కొత్తగా 19,968 కేసులు నమోదయ్యాయి. యాక్టివ్ కేసుల సంఖ్య 2,24,187 కాగా, వీక్లీ పాజిటివిటీ రేట్ 2.27 శాతంగా అధికారులు తెలిపారు.

# స్థానిక సమస్యలకు సత్వరమే పరిష్కారం : ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

గోల్నాక. ఫిబ్రవరి 20: : తమ దృష్టికి వచ్చిన స్థానిక సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నట్లు ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ తెలిపారు. ఆదివారం గోల్నాక డివిజన్ ఖాద్రీబాగ్, జైస్వాల్‌గార్డెన్ కాలనీ వాసులు గోల్నాకలోని క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్‌ను కలిసి తమ సమస్యలు వివరిస్తూ వినతి పత్రం అందజేశారు.

ముఖ్యంగా బస్తీలో గత కొంత కాలంగా కమ్యూనిటీ హాల్ సమస్య పెండింగ్‌లో ఉందని దీంతో పాటు పలు స్థానిక సమస్యలను పరిష్కరించాలని బస్తీవాసులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా.. వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడారు .వీలైనంత త్వరగా సమస్యలు పరిష్కరించాలని ఆయన ఆదేశించారు.

అదే విధంగా సోమవారం రెండు ప్రాంతాల్లో పర్యటించి క్షేత్రస్థాయిలో సమస్యలను పరిశీలించి పరిష్కరిస్తామని స్థానికులకు ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ఎమ్మెల్యేను కలిసిన వారిలో ఖాద్రీబాగ్, జైస్వాల్‌గార్డెన్‌కు చెందిన బస్తీవాసులు శ్రీనివాసరెడ్డి, రవీందర్‌గౌడ్, సత్యనారాయణ, శ్రీధర్‌గౌడ్, మహేష్‌కుమార్, కె.శ్రీనివాస్, పి.శ్రీనివాస్, శంకర్, సుధాకర్, వంశీకృష్ణ, కుమార్‌గౌడ్, శివశంకర్, బస్వరాజు తదితరులు ఉన్నారు.

Printed, Published and owned by VEENADAS,at Freedom Publications, SRT-74, Jawahar nagar, Ashok nagar, Hyderabad-500 020, Telangana. Published at SRT-74,Jawahar nagar, Ashok nagar, Hyderabad-500020. Telangana. 'Editor: B. Devadas. **RNI No.52865/93.**
E-mail :netinijam93@gmail.com